ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 273

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | ఆదివారం 06, ఏప్రిల్ 2025


## కష్టపడ్డా.. మంత్రినయ్యా..



3




2

# ఎమ్మెల్యే ఆన్ వీల్స్

**ఇక సమస్య మీది.. పరిష్కారం మాది**

**మానకొండూరు ఎమ్మెల్యే వినూత్న ఆలోచన**

**యాప్‌లో నమోదు చేస్తే చాలు..ఇంటి వద్దకే పరిష్కారం**

**14న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి శ్రీకారం**

సాధారణంగా మనకు ఒక సమస్య ఎదురైతే దాని పరిష్కారం కోసం అయితే అధికారులు .. లేకుంటే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెడతాం... సమస్య పరిష్కారమయ్యే వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదక్షిణలు చేస్తూ ... సమస్యకు మోక్షం లభించే వరకు నిస్సహాయంగా ఎదురుచూడటం తప్ప ఏమీ చేయలేము. పైగా ఎంతకాలంలో పరిష్కారమో కూడా సమాచారం ఉండదు. అప్పటి వరకు వేచి చూడటమే తప్ప. అలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ప్రజాప్రతినిధిగా మారిన ఒక వైద్యుడు సరికొత్త ఆలోచనకు తెర తీశారు. తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైనా కూడా ప్రజల కష్టాలు తెలిసిన నేతగా ప్రజలు పడుతున్న బాధలకు చరమగీతం పాడాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి రంగం సిద్ధం చేశారు. రాజ్యాంగ నిర్మాత బాబా అంబేద్కర్ జయంతి రోజున ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముహూర్తం కూడా నిర్ణయించారు. ఎవరా ప్రజాప్రతినిధి అంటే మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాగా.. ఆయన తలపెట్టిన కార్యక్రమం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ...

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

ఎమ్మెల్యేను కలుసుకోవడానికి నానాతంటాలు పడాల్సిన తరుణంలో వారానికి మూడు రోజులు మీ ఇంటి వద్దకే ఎమ్మెల్యే ఏకంగా అధికారులతో సహా ప్రత్యక్షమైతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి... సినిమాలో తప్ప ఆచరణలో సాధ్యం కాని ఈ సీన్ ను మన కళ్ళ ముందే సాక్షత్కరింపజేయడానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రాజకీయాల్లో సరికొత్త ఒరవడిని సృష్టించబోతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దగ్గరుండి పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా వినూత్న కార్యక్రమాన్ని రూపొందించారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని రూపొందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున దానికి శ్రీకారం చుట్టడానికి రంగం సిద్ధం చేశారు.





కరీంనగర్‌లో మేము సైతం యువసేన ఫౌండేషన్, ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో గుడిసె ప్రాంతాల్లో నివసించే మహిళలకు, పిల్లలకు ఎలగందుల హన్సిక పుట్టినరోజు సందర్భంగా చెస్ బోర్డ్స్, బాల్స్, బ్యాట్ బాల్ అందించారు. మహిళలకు స్టీల్ బాక్సులు అశోక్-కవిత దాతల సహకారంతో ఈ ప్రోగ్రాం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.




కరీంనగర్ డిస్ట్రిక్ట్ డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ ఇటీవల నిర్వహించిన ఆసియన్ ఫుట్బాల్ కాంఫెడెరేషన్, ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్-కోచ్ ఎడ్యుకేషన్ డిప్లొమా సర్టిఫికెట్‌ని పూర్తి చేసిన పసుపులేటి అనూష్‌కు ప్రదానం చేయడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్‌బాల్ సెక్రటరీ గణపతి, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, కరీంనగర్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఆకుల ఉదయ్, సీనియర్ క్రీడాకారులు హరీష్, వంశీ కృష్ణ అభినందించారు.

## సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన మహాశక్తి దేవాలయం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి శ్రీ మహాశక్తి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకల కోసం శ్రీ మహాశక్తి దేవాలయ ఆవరణ ప్రాంగణాన్ని విశేష అలంకరణలతో కనువిందు చేసేలా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ప్రారంభం కానుంది. ఈ వేడుకలకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. కళ్యాణం కోసం వేలాదిగా తరలివచ్చే భక్తులకు అందించే అన్న ప్రసాద వితరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేపట్టారు. ముగ్గురు అమ్మవార్లతో మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాశక్తి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో హిందూ ధర్మ ప్రచారకులు శ్రీశ్రీశ్రీ రాధా మనోహర్ దాస్ స్వామీజీతో పాటు పుర ప్రముఖులు పాల్గొననున్నారు. కేబి శర్మ గారి శిష్య బృందంచే సంగీత విభావరి కూడా నిర్వహించనున్నారు. సమస్త భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# MLA on wheels




- ఇక సమస్య మీది.. పరిష్కారం మాది
- మానకొండూరు ఎమ్మెల్యే వినూత్న ఆలోచన
- యాప్‌లో నమోదు చేస్తే చాలు.. ఇంటి వద్దకే పరిష్కారం
- 14న ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమానికి శ్రీకారం

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

**సాధారణంగా మనకు ఒక సమస్య ఎదురైతే దాని పరిష్కారం కోసం అయితే అధికారులు .. లేకుంటే ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెడతాం... సమస్య పరిష్కారమయ్యే వరకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రదక్షిణలు చేస్తూ ... సమస్యకు మోక్షం లభించే వరకు నిస్సహాయంగా ఎదురు చూడటం తప్ప ఏమీ చేయలేము. పైగా ఎంతకాలంలో పరిష్కారమో కూడా సమాచారం ఉండదు. అప్పటి వరకు వేచి చూడటమే తప్ప. అలాంటి వాటికి చెక్ పెట్టేందుకు ప్రజాప్రతినిధిగా మారిన ఒక వైద్యుడు సరికొత్త ఆలోచనకు తెర తీశారు. తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైనా కూడా ప్రజల కష్టాలు తెలిసిన నేతగా ప్రజలు పడుతున్న బాధలకు చరమగీతం పాడాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడానికి రంగం సిద్ధం చేశారు. రాజ్యాంగ నిర్మాత బాబా అంబేద్కర్ జయంతి రోజున ఆ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముహూర్తం కూడా నిర్ణయించారు. ఎవరా ప్రజాప్రతినిధి అంటే మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాగా.. ఆయన తలపెట్టిన కార్యక్రమం ఎమ్మెల్యే ఆన్ వీల్స్...**

ఎమ్మెల్యేను కలుసుకోవడానికి నానాతంటాలు పడాల్సిన తరుణంలో వారానికి మూడు రోజులు మీ ఇంటి వద్దకే ఎమ్మెల్యే ఏకంగా అధికారులతో సహా ప్రత్యక్షమైతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి... సినిమాలో తప్ప ఆచరణలో సాధ్యం కాని ఈ సీన్ ను మన కళ్ళ ముందే సాక్షత్కరింపజేయడానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రాజకీయాల్లో సరికొత్త ఒరవడిని సృష్టించబోతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు దగ్గరుండి పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా వినూత్న కార్యక్రమాన్ని రూపొందించారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే కార్యక్రమాన్ని రూపొందించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున దానికి శ్రీకారం చుట్టడానికి రంగం సిద్ధం చేశారు.

### ఎమ్మెల్యే కవ్వంపల్లి నేపథ్యం..

**కవ్వంపల్లి సత్యనారాయణ కరీంనగర్ లో 1963లో జన్మించారు. ఆయన కాకతీయ మెడికల్ కళాశాల నుంచి ఎంబీబీఎస్, ఎమ్మెస్ పూర్తి చేసి వైద్యుడిగా తన జీవితాన్ని మొదలుపెట్టారు. తన వృత్తిలో భాగంగా అనేక గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలందించారు. అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. మానకొండూర్ మండలం పచ్చునూర్ చెందిన ఆయన 2008లో రాజకీయరంగ ప్రవేశం చేశారు. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2009 లో తెలుగుదేశం పార్టీ మంచి పోటీ చేసి తిమ్మాపూర్ జడ్పీటీసీగా పోటీ చేసి విజయం సాధించారు. మొదటి సారి 2009లో మానకొండూర్ నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత టీడీపీ నుంచి 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. 2023 లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ పై 32 వేలకు పైచిలుకు మెజార్టీతో గెలిచారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కవ్వంపల్లి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నారు.**

### ప్రత్యేకంగా యాప్ రూపకల్పన...

వినూత్నంగా రూపొందించిన ఎమ్మెల్యే అన్ వీల్స్ కార్యక్రమం అమలు కోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను తయారు చేశారు. గూగుల్ ప్లే స్టోర్ లో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అని టైప్ చేసి యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలి. తర్వాత యాప్ లో ఆయా గ్రామాల్లోని సమస్యలు... వ్యక్తిగత సమస్యలను కూడా అందులో నమోదు చేసుకోవాలి. ఈ మేరకు వివరాలు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. యాప్‌లో నెంబర్ చేసిన సమస్యలను ఎమ్మెల్యే వీల్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చినప్పుడు ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. వారంలో మూడు రోజులు నియోజకవర్గంలోని (తిమ్మాపూర్, మానకొండూర్, శంకరపట్నం, ఇల్లంతకుంట, బెజ్జంకి, గన్నేరువరం) మండలాల్లోని మూడు గ్రామాలను ఎంపిక చేసుకొని ఎమ్మెల్యేతో పాటు మండల స్థాయి అధికారులు కలిసి ఆ వాహనంలో వెళ్తారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యే సమస్యలను అక్కడికక్కడే సత్వరమే పరిష్కరిస్తారు. డివిజన్, జిల్లా, రాష్ట్ర సమస్యలైతే ఆయా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారు. సమస్యపరిష్కారానికి అవసరమైన మార్గాలను అన్వేషించి పరిష్కారం అయ్యే వరకు ఫాలో అప్ చేస్తారు. మిగిలిన నాలుగు రోజులు గ్రామాల్లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తారు. యాప్‌లో నమోదైన ప్రతీ సమస్య ఫిర్యాదు ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. ఫిర్యాదు ఏ దశలో ఉందో ఎప్పటికప్పుడు సమాచారం తెలుస్తుం ది. ఒక వేళ పరిష్కారమైతే అయిందని చూపిస్తుంది.

### ఊరూరా ఎమ్మెల్యే పర్యటన...

ప్రతి గ్రామానికి ఎమ్మెల్యే స్వయంగా అధికారులతో కలిసి వెళ్లి ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తారు. వెంటనే పరిష్కరించదగిన సమస్యలను అక్కడికక్కడే తీరుస్తారు. జిల్లా యంత్రాంగం లేదా సెక్రటేరియట్ స్థాయిలో చర్చించాల్సిన సమస్యలను యాప్‌లో నమోదు చేసి, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో పరిష్కారం చూపిస్తారు. ఈ ఫిర్యాదుల పరిష్కార స్థితిని, ఎమ్మెల్యే తిరిగి గ్రామాన్ని సందర్శించే సమయంలో నోటిఫికేషన్ ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. ఇది పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. ఒక్క సమస్య కోసం దఫదఫాలుగా వివిధ కార్యాలయాలను తిరగాల్సిన అవసరం లేకుండా, అధికారులు గ్రామానికే వచ్చి సమస్యలను పరిష్కరించనున్నారు.

### రూ. 25 లక్షలతో వాహనం కొనుగోలు..

**ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి రూ. 25లక్షలతో ప్రత్యేకంగా వాహనం కొనుగోలు చేశారు. ఆధునాతన సదుపాయాలతో రూపొందించారు. వాహనంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులకు అవసరమైన కంప్యూటర్ ఇతర సామగ్రి ఇందులో ఉంటాయి. ఈ వాహనంలోనే కొన్ని ముఖ్యమైన పరిపాలనా కార్యకలాపాలను నిర్వహించుకునే అవకాశం ఉంది. మండల స్థాయి అధికారులకు కావాల్సిన కంప్యూటర్, ప్రింటర్ తో పాటు ఇతర సామాగ్రి, ఫర్నిచర్ అందుబాటులో ఉంచారు. గ్రామానికి వెళ్లిన తర్వాత దరఖాస్తులు స్వీకరించి వాటిని ఆన్ లైన్ లో నమోదు చేయడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.**

# కష్టపడ్డా.. మంత్రినయ్యా..

- కాంగ్రెస్ పార్టీలో అందరికీ అవకాశాలు
- యువకులు సైనికులుగా మారాలి
- నిరాశ వద్దు.. ప్రజల్లోకి వెళ్ళండి..
- యూత్ నేతలకు మంత్రి పొన్నం పిలుపు



(హైదరాబాద్, ఎలగందల్ టైమ్స్)

మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం ఫుల్ టైమర్ గా పని చేస్తూ ప్రజల్లోనే ఉండటం వల్లే గతంలో లోక్ సభకు, ఇప్పుడు అసెంబ్లీకి ఎన్నికై మంత్రిగా అవకాశం లభించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడితేనే తగిన అవకాశాలు లభిస్తాయని పదవులు రావడం లేదంటూ అప్పుడే నిరాశ పడవద్దని సూచించారు. పార్టీ కోసం ముందు కష్టపడి పని చేయాలన్నారు. ముందు శ్రమ పడాలని.. తరువాత పలితాలు వస్తాయని .. ఇందుకు తానే ఉదాహరణ అని పొన్నం వివరించారు. 1987 లో కరీంనగర్ ఎస్సారార్ కళాశాల అధ్యక్షుడిగా ఎన్నికయ్యానని.. 30 ఏళ్లుగా ఫుల్ టైమర్ గా పార్టీ కోసం పని చేశానని.. పని చేస్తున్నానని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 33 ఆర్ టీ ఏ మెంబర్ పదవుల్లో సగానికి పైగా ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్ వాళ్ళకి ఇచ్చామన్నారు. శనివారం గాంధీ భవన్ ఇందిరాభవన్ లో యూత్ కాంగ్రెస్ కార్యనిర్వహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విష్ణు నాథ్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తాను కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశానన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా ,ఇప్పుడు మంత్రి గా ఎదగడానికి కారణం ఎన్ ఎస్ యూ ఐ పక్షాన 10 సంవత్సరాలు ఓపిక గా అప్పటి నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కోట్లాడటమే నన్నారు. 1999 - 2002 వరకు ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశానన్నారు.

**ప్రభుత్వ ప్రచారకులుగా మారాలి**

రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నదని.. వాటిని ప్రజల వద్దకు తీసుకువెళ్ళాల్సిన బాధ్యత యువతపైనే ఉందని పొన్నం ప్రభాకర్ సూచించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ,సన్న బియ్యం, సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని.. ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. గతంలో ఎవరు ఇన్ని కార్యక్రమాలు చేపట్టలేదని.. ఇన్ని చేస్తున్న ప్రభుత్వం ప్రజల్లోకి మరింత వెళ్లాలంటే యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా మారి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిక్షాలు సోషల్ మీడియా ద్వారా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి వారి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేలా పని చేయాలని పిలుపునిచ్చారు. అందరికీ అవకాశాలు వస్తాయని ఓపికగా పార్టీ కోసం పని చేస్తూ ముందుకు వెళ్ళాలని సూచించారు. జూన్ ,జులై ,ఆగస్టు లోపు స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని...యూత్ కాంగ్రెస్ కోటా లో టికెట్లు కూడా ఉంటాయని.. పోటీ చేసిన వారందరూ గెలువాలంటే ముందు ప్రజల్లోకి వెళ్ళాలని ఆయన సూచించారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీపై జరుగుతున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన యూత్ నేతలకు సూచించారు. సోషల్ మీడియా లోనే కాదు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రజా సమస్యల పై దృష్టి సారించాలని.. కాంగ్రెస్ నాయకులు అంటేనే ప్రజల్లో ఉంటారనే భావనను నిలబెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



## ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌కు అభినందన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హైదరాబాద్ రవీంద్ర భారతిలో తారా అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తారా అకాడమీ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో సినిమా హీరో సుమన్ చేతుల మీదగా ప్రముఖ ఐఏఎస్ అధికారి నరహరి చేతుల మీదుగా సినిమా గేయ రచయితలు ప్రణయ్ కుమార్ గంటాడి కృష్ణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళా భరణం కృష్ణ మోహన్ రావు సమక్షంలో కరీంనగర్ పట్టణంకు చెందిన పసుల రవికుమార్ ఎన్నో సామాజిక సేవలు చేస్తూ అనాధలకు అన్న దానాలు చేస్తూ ఎన్నో లఘు చిత్రాలు సమాజానికి ఉపయోగపడే చిత్రాలు నిర్వహిస్తూ కథ మాటలు అందిస్తూ దర్శక నిర్మాత హీరో పసుల కళా రంగ సేవలు సామాజిక సేవలు చేస్తున్న ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ వేములవాడలో విధులు నిర్వహిస్తున్న రవికుమార్ కు ఉగాది పురస్కారం జాతీయ సాహిత్య రత్న పురస్కారం అందించారు. అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రవికుమార్ సామాజిక రంగానికి సాహిత్య రంగానికి ఎన్నో సేవలు చేస్తున్న రవికుమార్ సేవలను కొనియాడారు. రవికుమార్ ఎక్సైజ్ శాఖకు గర్వకారణంగా నిలిచారని అన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన, సన్ రైజ్ హాస్పిటల్స్ కరీంనగర్ సంయుక్త ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ చౌరస్తాలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డయాబెటిక్, బిపి మరియు ఇసిజి పరీక్షలు 276 మందికి చేసి తగు ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్డెన్ శాతవాహన అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ ననువాల గిరిధర్ రావు,ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ పాశం నర్సింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరి రాములు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్, లయన్ మమత వేణు, తాజా మాజీ కార్పొరేటర్లు లయన్ ఏదుల్ల రాజశేఖర్, సుదగోని మాధవి కృష్ణగౌడ్, లయన్ గోనె చంద్రారెడ్డి, లయన్ ఆరెపల్లి సంపత్, 17 వ డివిజన్ వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ సాయికిరణ్, క్యాంప్ మేనేజర్ పొత్తూరి రాజేందర్ హాస్పిటల్ సిబ్బంది, ఆస్తపురం మారుతి, అస్తపురం రమేష్, వరాల నర్సింగం, పొత్తూరి దేవదాస్, బన్నాజీ, కనకాచారి, కత్తుల లక్ష్మణ్ మరియు సమీప కాలనీ వాసులు, శాతవాహన వాకర్స్ పాల్గొనడం జరిగింది.

## బాలకుటీర్ విద్యార్థులకు పుస్తకాల వితరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాయత్రీ నగర్ లోని కపిల్ బాలకుటీర్ లో ఉంటూ సరస్వతీ శిశు మందిర్‌లో చదువుతున్నటువంటి విద్యార్థులకు ధనపురి బాలరాజు 6వ వర్ధంతి సందర్భంగా ఇంగ్లీషు, తెలుగులో ఉన్న చిన్న చిన్న కథల పుస్తకాలను ఇక్కడి విద్యార్థులకు అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతు ఇంగ్లీషులో మాట్లాడే ప్రావీణ్యతను పెంపొందించడానికి ఈ పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని, నేటి పిల్లలలో పుస్తకాలు చదవడం చాలా తగ్గిపోయిందని ఆలా కాకుండా విద్యార్థులకు చిన్నప్పటినుండే మంచి కథల పుస్తకాలను చదవడం అలవర్చాలనే ఉద్దేశం తోనే ఈ పుస్తకాలను అందజేయడం జరుగుతుం ది అని తెలిపారు. కార్యక్రమంలో బాలకూటీర్ ఇంచార్జి వకుల మేనేజర్ శ్రీనివాస్, సంస్థ సభ్యులు శ్రీ నయన్, మన్ సాయి, రుత్విక్ దేవ్, శ్రీ ముఖి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## సర్దుకున్నారా కథా సమీక్ష చేసిన వైరాగ్యంకు సన్మానం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జైనీ క్రియేషన్స్, జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సభలో సర్దుకున్నారా కథపై కరీంనగర్ జిల్లాకు చెందిన కవి రచయిత విమర్శకులు వైరాగ్యం ప్రభాకర్ చక్కని సమీక్ష రాసినందుకు గాను ఘనంగా సన్మానించారు. వేల మందిని కదిలించిన కథ సర్దుకున్నారా కథా రచయిత ప్రభాకర్ జైనీ ఏప్రిల్ 5 శనివారం రోజున రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ఒక కథ 61 సమీక్షలు సమీక్షా వీక్షణం కార్యక్రమం నిర్వహించారు.సర్దుకున్నారా కథపై సమీక్షలు రాసిన రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన రచయితలను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో విజయలక్ష్మి జైనీ, ప్రముఖ కథా రచయిత విహారి, ప్రముఖ సినీ టివీ గేయ. రచయిత మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ సినీ దర్శకులు శ్రీధర్, మల్లె తీగ పత్రిక సంపాదకులు కలిమిశ్రీ,కణిక గ్రూపు వ్యవస్థాపకులు, కవయిత్రి రమా కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ జయంతి వేడుకలు



**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** భారత మొట్టమొదటి మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ లింగాల సాయన్న, కో కన్వీనర్లు కొమ్ముల భాస్కర్, తోందూరి ఎల్లయ్య బహుజన్, కోహెడ కొమురయ్య, పచ్చిమట్ల రవీందర్ గౌడ్, గడిపే సింగరి, బొజ్జ హరీష్, గుగులోతు శివరాజ్ నాయక్, గౌరవ సలహాదారులు, జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, గాదెపాక రవీందర్, ఎనగందుల లక్ష్మీనారాయణ, కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శులు గడిపే చిన్న బాలు, కనకం వెంకట్, నాయకులు కొడముంజ రవీందర్, జన్నె రవి, కోతి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీరామ నవమి





## జిల్లా అంతటా కళ్యాణ వైభోగమే..

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:**

"శ్రీ రామపత్ని జనకస్య పుత్రి సీతాంగన సుందర కోమలాంగి
రాజీవనేత్రి రఘువీర పత్ని వధూ వరాభ్యాం వరదా భవంతు".

**వరుడు:** శ్రీరామచంద్రుడు.
(సూర్య వంశ దీపకులు అయోధ్య పురాధీశుడు దశరథ మహారాజు జ్యేష్ట పుత్రుడు)

**వధువు:** సీతాదేవి
(చంద్ర వంశానికి చెందిన మిథిలా నగర చక్రవర్తి జనక మహారాజు పుత్రిక)

సుముహూర్తంః చైత్ర శుద్ధ నవమి అనగా ఆదివారం ఉదయం 12.30 గంటలకు. జగమంతా సీతారామ కళ్యాణ వేడుకలను చూసి తరించేందుకు ప్రజలంతా సంసిద్ధులయ్యారు.

శ్రీ రాఘవం దశరథాత్మజ మప్రమేయం.
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం.
అజానుబాహు అరవింద దళాయతాక్షాం. రామం. నిశాచర వినాశకరమ్..

ధర్మ రక్షణకు విఘాతం కలిగిన ఆయా సందర్భాలు, కాలాల్లో శిష్టుల రక్షణ కోసం ప్రతీ యుగంలోనూ అవతారం దాలుస్తానన్న దైవ వాక్కుకు నిదర్శనమే శ్రీరామావతారం. మహిమాన్వితుడు, ధర్మనిష్ఠతో జీవించి సమస్త మానవ సమాజానికి ఆదర్శప్రాయుడై, జగత్కళ్యాణ కారకుడైన శ్రీ రామచంద్రుడు కర్కాటక లగ్నంలో చైత్ర శుద్ధ నవమి రోజున జన్మించాడు. సకల గుణాభిరాముడై జీవిత పర్యంతం లోక కళ్యాణం కోసం కఠిన ధర్మాలను ఆచరించి, ప్రజల హదయాలయాల్లో కొలువైన శ్రీరాముడికి జన్మదిన వేడకలతో పాటు కళ్యాణ వేడుకలను కూడా ఒకే రోజు జరుపుకోవడం హైందవేయులు సంప్రదాయంగా అనుసరిస్తున్నారు.

**అంతా రామామయం**

ఆశ్రి జన రక్షణ, పితవాక్య పరిపాలన, ధర్మనిష్ఠతో కూడిన జీవన విధానం, ఏక పత్నీవ్రతం, జనరంజక పాలనం లాంటి సుగుణాలతో కూడిన శ్రీరాముని జీవితం వేల సంవత్సరాలుగా మానవ సమాజానికి ఆదర్శంగా నిలిచింది. అందుకే శ్రీ రామ నామం మానవ జీవితంలో మమేకమై పోయింది. కవులు, రచయితలు తమ కావ్య రచనకు ముందు 'శ్రీరామ' అని రాసి మొదలు పెడతారు. తెలుగువారి ఇంటి ముందు 'శ్రీరామ రక్ష సర్వ జగద్రక్ష' వాక్యం కనిపిస్తుంది. రామలాలీ... మేఘ శ్యామలాలీ అని పసితనంలో జోల పాట, వివాహ వేడుకల్లో సీతారాముల కళ్యాణ వైభోగమే అనే పాటలు తప్పనిసరిగా వినిపిస్తాయి. దైనందిన జీవితాల్లో జరిగే పొరపాట్ల సమయంలో రామ రామ అంటూ పశ్చాత్తాప పడడమూ చూస్తున్నదే. అంత్య కాలంలో పుణ్య లోక ప్రాప్తి కోసం రాసే 'రామకోటి' అలాంటిదే.

**హరి హరుల అభేధ్య రూపం.**

లోక కళ్యాణమే లక్ష్యంగా హరి హరులు ఇద్దరూ కలిసిన రూపమే శ్రీరామావతారం. అష్టారీ మంత్రం అయిన ఓం నమోనారాయణాయ నుంచి 'రా' అనే అక్షరాన్ని, పంచాక్షరీ మంత్రమైన 'ఓం నమఃశివాయం' నుంచి 'మ' అనే అక్షరాన్ని కలిపితే 'రామ' శబ్దం వస్తుంది. శివ కేశవులు వేర్వేరు కాదనేందుకు 'రామ' నామం నిదర్శనమై నిలిచింది.



## జగ్జీవన్ రామ్ జయంతి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్ పూలమాల వేసి వారు మాట్లాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన వారి సేవలను స్మరించుకొని ఆయన గొప్పతనాన్ని పదిమందికి తెలియజేస్తూనేటి యువత అడుగుజాడల్లో నడుస్తూ పది మందికి సేవ చేయాలని అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ నాయకులు ఉద్యోగాల సంఘం రాష్ట్ర కార్యదర్శి కరీంనగర్ జిల్లా పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధు బాబు మానకొండూర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ కాల్వ కిషన్ చిగురు మామిడి మండల్ అధ్యక్షులు చట్ల తిరుపతి కేశపట్నం మండల్ ఉపాధ్యక్షులు తేలుకుంట రాజ్ పాల్గొన్నారు.



## అభివృద్ధి ఫలాలు అందడం లేదు

**కంసాల శ్రీనివాస్, రాష్ట్ర చైర్మన్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ప్లానింగ్ కమిటీ**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మాజీ ఉప ప్రధాని ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో ఒక ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త, రాజకీయ నాయకుడని మరియు దళితుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడిన మహనీయుడనీ తెలిపారు. "బాబూజీ"గా ప్రసిద్ధి చెందిన ఆయన, భారత రాజకీయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా గుర్తింపబడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారుమూల సాంబయ్య, ధర్పల్లి క్రాంతి, కల్లేపల్లి నవీన్, మోదుంపల్లి అంజి, కిన్నర శ్రవణ్, చింతల ప్రభాకర్, నదీం తదితరులు పాల్గొన్నారు.

## దళిత జాతికి స్ఫూర్తిదాత జగ్జీవన్

**తిమ్మాపూర్, ఎలగందల్ టైమ్స్:** తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ దేశంలో అంటరానితనానికి వ్యతిరేకంగా చిన్నతనంలోనే పోరాటం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ని, అణగారిన వర్గాల కోసం అను నిత్యం కృషిచేసిన మహనీయుడని అన్నారు. మండల ప్రచార కార్యదర్శి ఆలువాల సంపత్, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు అల్వాల కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు కిన్నెర అంజి, అనిల్ రేపాక బాబు, చింతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## బాబూ జగ్జీవన్ రామ్‌కు నివాళి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని బషీర్బాగ్‌లో ఆయన విగ్రహానికి మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్ రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ "బాబూజీ కేవలం రాజకీయ నాయకుడే కాదు.. భారత రాజ్యాంగాన్ని సామాజిక న్యాయ మార్గంలో పయనింపజేసిన విప్లవాత్మక చైతన్యం" అని కొనియాడారు. సామాజిక సమానత్వం, ఆర్థిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై బాబూజీ పోరాటం చేసినప్పటికీ, ఇవన్నీ నేటికీ వంచిత వర్గాలకు పూర్తిగా అందుబాటులో లేవని ఆయన అభిప్రాయపడ్డారు. "వారి ఆశయాలను కేవలం జయంతి కార్యక్రమాలకు పరిమితం చేయకుండా, ప్రభుత్వాల విధానాలలో వాటిని మూలసూత్రాలుగా మలచాల్సిన అవసరం ఉంది" అని తెలిపారు. రిజర్వేషన్లు, సామాజిక సాధికారత, విద్యా అవకాశాల్లో సమానత్వం, గ్రామీణ ఉపాధి కార్యక్రమాలు వంటి అంశాలపై బాబూజీ వేసిన బాటను నేటి పాలకులు కార్యరూపంలో చూపించాలన్నారు. "ఇవి బాబూజీ సిద్ధాంతాల మూలసూత్రాలు. వాటిని అమలు చేయడమే నిజమైన నివాళి" అని స్పష్టం చేశారు.

## 13న ట్యాంక్ బండ్‌పై మిలియన్ మార్చ్

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ఇటీవల కేంద్రం లోక్ సభ, రాజ్య సభ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఈనెల 13న ట్యాంక్ బండ్ పై మిలియన్ మార్చ్ చేపడుతున్నట్లు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ అన్నారు. శనివారం మైనారిటీ నేతలతో కలిసి డిసిసి కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఈ బిల్లు వల్ల ముస్లిం జాతికి అన్యాయం జరుగుతుందని సవరణ పేరుతో ముస్లింల వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయకపోతే దేశవ్యాప్తంగా అంచలంచెలుగా నిరంతర ప్రక్రియగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నిహాల్ అహ్మద్, లయీక్ ఖాద్రి, అబ్దుల్ రెహమాన్ కలిముద్దీన్ మహమ్మద్ అమీర్ మహమ్మద్ చాంద్ మహమ్మద్ పాషా హనీఫ్ షబానా బేగం బషీర్ అజ్మత్ సిరాజ్ అక్బర్ ఖురేషి జాఫర్ ఇర్ఫాన్ ఎం ఎం రెహమాన్ ఫిరోజ్ అబ్దుల్ భారీ మున్ను ఆరిఫ్ షాకీర్ సలీం జమీల్ సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

- బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ప్రకటించాలి
- కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి
- ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేసింది కాంగ్రెస్
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి, ఎలగందల్ టైమ్స్:** అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ నిలిచారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా మండలంలోని మధురానగర్ నుండి గంగాధర మండల కేంద్రం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని మధురానగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం గంగాధర మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకొని యువత సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని, ఎస్సీ సబ్ ప్లాన్ను అమలు చేసి గ్రామాల్లో దళిత కాలనీలను అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. గత పదేండ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,జాగిరపు శ్రీనివాస్ రెడ్డి,వెలిచాల తిర్మల్ రావు,దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,రోమల రమేష్ , దోమకొండ మల్లయ్య,ద్యావ శ్రీనివాస్, గంగాధర ప్రవీణ్, గంగాధర శంకర్, లింగాల దుర్గయ్య, ద్యావ సంజీవ్, గంగాధర శ్రీకాంత్, గంగాధర రమేష్, చిలుముల రాజయ్య, గంగాధర రఘు, శనిగరపు నరేష్, తాళ్ళ శ్రీనివాస్, తాళ్ళ స్వామి , తాళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.




## హుస్నాబాద్‌లో జగ్జీవన్ రామ్ జయంతి

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అంబెద్కర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు మున్సిపల్ కార్మికులతో, మున్సిపల్ కార్యాలయంలో, అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారని తెలిపారు. భారత దేశంలోనే ఒక దళిత మాదిగ బిడ్డగా కేంద్ర మంత్రిగా 40 సంవత్సరాలు ఈకధాటిగా ఉంటూ ఒక్క సంవత్సరం కూడా ఓడిపోలేదు 40 సంవత్సరాలు ఈ భారత దేశంలో గొప్ప చరిత్ర కలిగిన నాయకుడు బాబు జగ్జీవన్ ఆయన ఆశలను కొనసాగించాలి, బీహార్ లో పుట్టాడు, ఎంతోమంది ప్రధాన మంత్రులు మారినా కానీ తన పదవిని ఎవరు మార్చలేదు, ఏనాడు కూడా తను ఓటమి చెందలేదు, బడుగు బలహీన వర్గాల కోసం కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, బడుగు బలహీన వర్గాల కోసం కష్టపడి నెంబర్ వన్ గా నిలిచిన ఘనత, జగ్జీవన్ రామ్ కూతురు మేరకుమారి తెలంగాణలో ఉద్యమంలో అసలు బాసిన అమరులను చూసి మీరా కుమారి పార్లమెంటులో బిల్లును ఆమోదం తెలపడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ చైర్మన్ బత్తుల చంద్రమౌళి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ ఇన్చార్జ్, పచ్చిమట్ల రవీందర్, తిరుపతి రెడ్డి,దళిత నాయకులు, గడిపే కొమురయ్య, హరీష్, గడిపే మల్లేష్, తమోస్ట్, బోనగిరి రవి, గడిపే బాలు, జగ్జీవన్, నగేష్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు,ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుంది అన్నారు.



## చింతకుంటలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** చింతకుంటలో జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గం ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్, సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి పురమళ్ళ శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పార్లమెంట్‌లో అమితాషా రాజ్యాంగాన్ని తీసివేసే విధంగా బాబా సాహెబ్ అంబేద్కర్‌ని అవమానించటం ఎంతో కష్టపడి పలు దేశాలు తిరిగి ప్రపంచ దేశాలకే తలదన్నే రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ అవమానించటం రానున్న రోజుల్లో రాజ్యాంగాన్ని తీసేసి రిజర్వేషన్లు ఎత్తివేయాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కర్ర సత్యప్రసన్న రెడ్డి, మడుపు మోహన చారి, భానోతు శ్రావణ్ నాయక్, స్వామి గౌడ్, కంకణాల అనిల్ కుమార్, పట్టెం లక్ష్మినారాయణ, భూపతి శ్రీనివాస్,లావుడియా రంగా నాయ క్, సుధాకర్, గద్దల సుజాత, కొత్తూరి నిర్మల గోపాల్ సత్యం,నారాయణ, అజీమ్, నూర్, లక్ష్మినారాయణ శంకర్, స్వప్న మమతా కమల పాల్గొన్నారు.

## జగ్జీవన్‌రామ్‌కు టీఎన్జీవోల నివాళి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా మంచిర్యాల చౌరస్తాలోని వారి విగ్రహానికి టీఎన్జీవోలు టీజీవోలు పూల మాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు టీజీవో ల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్ గౌడ్ కార్యదర్శి డా.అరవింద్ రెడ్డి టీఎన్జీవోల సంఘం జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హర్మిందర్ సింగ్ టీఎన్జీవోల సంఘం పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట రామస్వామి నాయకులు నకీర్తి కరుణాకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల కోసం తపించిన నేత జగ్జీవన్ రామ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించినారు. నాయకులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్,కర్రసత్య ప్రసన్న రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, బొబ్బిలి విక్టర్, పంజాల స్వామి గౌడ్, నిహాల్, లాయక్, కర్రరాజశేఖర్, వంగల విద్యాసాగర్, మాదాసు శ్రీనివాస్, వెన్నం రజిత రెడ్డి, హస్తపురం తిరుమల, శ్రీరాముల రమేష్ శ్రీనివాస్, హసీనా, కవిత, జ్యోతి రెడ్డి, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన దూబాల శ్రీనివాస్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వీసా ఇప్పించి విదేశాలకు పంపిస్తామన్న మాయ మాటలకు మోసపోయిన గల్ఫ్ బాధితులకు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే బతుకు దేరువు కోసం విదేశాలకు వెళ్లాలనుకునే వారిని ఆసరాగా చేసుకుని, నిరుపేదల దగ్గర మూడు కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి , వాళ్లందరినీమోసం చేసి, గత నాలుగైదు సంవత్సరాలుగా ముఖం చాటేసి తప్పించుకు తిరుగుతున్న విజయవాడకు చెందిన కుర్మా మోజెస్ పై అక్కడి పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దు బాల శ్రీనివాస్ కేసు పెట్టించి బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా దూబల శ్రీనివాస్ మాట్లాడుతూ విజయవాడ లోని మధురానగర్ రైల్వే సొసైటీకి చెందిన కుర్మా మోజేష్ విజయవాడ లో యూనివర్సల్ ట్రావెల్స్ సంస్థ నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే 2019 నుండి 2023 మధ్యలో అనేకమంది నిరుపేదలను విదేశాలకు పంపిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుండి 10 లక్షలు వసూలు చేసి , నేటికీ పంపించకుండా బాధితులకు కనిపించకుండా తప్పించుక తిరుగుతున్నాడని పేర్కొన్నారు. ఈ విషయంలో కరీంనగర్ చెందిన బాధితులు తనను సంప్రదించడంతో కర్మా మోజస్ ఆచూకీ కోసం వెతికి అతనిపై విజయవాడలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వీలైనంత త్వరలో నిందితునిపై తగిన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఇట్టి సమస్య పరిష్కారం కోసం అండగా నిలిచిన దుబ్బాల శ్రీనివాస్ కు బాధితులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.



## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదంపై సంబరాలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యసభ, లోక్ సభ లో ఆమోదం పొంది బిల్ పాస్ కావడంతో శనివారం సాయంత్రం బిజెపి మైనార్టీ మోర్చా కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ చౌక్ లో టపాసులు పేల్చి సంబరాలు చేపట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , కేంద్ర మంత్రులు కిరణ్ రీజీజు , బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వక్స్ సవరణ బిల్లు లోక్ సభ, రాజ్యసభలో ఆమోదం పొందడం శుభపరిణామన్నారు. ముఖ్యంగా సవరణ బిల్లుతో పేద , మధ్యతరగతి ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. ప్రధానంగా దేశంలో కోట్లాదిమంది ముస్లింల ప్రయోజనాల, అభివృద్ధి కోసం ఉపయోగపడాల్సిన వక్స్ ఇన్నేళ్లుగా కొందరి ప్రయోజనాల కోసమే పనిచేసినట్లు స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ప్రధానంగా దేశంలో వక్స్ ఆస్తులను 25 నుండి 30 వేల కుటుంబాల ముస్లింలు మాత్రమే అనుభవిస్తు, గొప్పగా ఎదిగారన్నారు. మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేస్తూ, ముస్లింల ఓట్లతో రాజకీయం చేసేవారి కనుసనల్లోనే నేటి వరకు వక్స్ బోర్డ్ భూములు ఉన్నాయనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎండి. సమీ పర్వేజ్, రాష్ట్ర కార్యదర్శి బల్ బీర్ సింగ్, మైనార్టీ మోర్చా పార్లమెంటు ఇంచార్జ్ ఎండి బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి సమ్యుల్లా అహ్మద్, షహజాద్, ఉపాధ్యక్షుడు సైద్, జిల్లా కార్యదర్శి మహమ్మద్ సాబీర్, ఫయాజ్ చిస్తి, అల్తాఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్ఫూర్తి బాబు జగ్జీవన్ రామ్

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పలువురు వక్తలు**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** స్వాతంత్ర పోరాటం లోనూ నవభారత నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించిన సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కరీంనగర్ లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ చౌరస్తాలో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చిన్న వయసులో కేంద్ర మంత్రివర్గంలో అనేక పదవులు చేపట్టిన బాబు జగ్జీవన్ రామ్ భారత అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. చదువు ద్వారానే జగ్జీవన్ రామ్ అంతటి కీర్తి సంపాదించారని, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని సూచించారు. ముఖ్యంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, నవభారత నిర్మాణంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని అన్నారు. చిన్న వయసులో కార్మిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి కీలక చట్టాలను అమలు చేశారని గుర్తు చేశారు. రక్షణ మంత్రిగా ఆయన సేవలు వెలకట్టలేనివని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ చిన్న వయసు నుండి చదువుపై శ్రద్ధ పెట్టిన బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో కీలక పదవులు చేపట్టారని గుర్తు చేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ సామాజిక న్యాయానికి, భారత అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. అన్ని వర్గాల వారి హక్కులను ఆయన కాపాడారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికారని అన్నారు. అంతకుముందు ఈనెల 14న నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కులాంతర వివాహం చేసుకున్న ఐదుగురు దంపతులకు వివాహ ప్రోత్సాహక బహుమతి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సారధి కళాబృందం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, ఎస్సీ అభివృద్ధి అధికారి పవన్ కుమార్, ఎస్సీ ఎస్టీ సంఘాల నేతలు, ప్రజాసంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అజాత శత్రువు జగ్జీవన్‌రామ్

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** అణగారిన ప్రజల శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసి, అజాతశత్రు వుగా రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు,అణగారిన వర్గాల ఆశాదీపం,,విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడు బాబు జగ్జీవన్ రామ్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజున మొగిలిపాలెం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు



అర్పించారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చ కార్యదర్శి ఎర్ర లక్ష్మణ్, మండల జనరల్ సెక్రెటరీ తిరుపతి రెడ్డి , బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డ అరుణ్ , ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్ ,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు స్వామి, బూత్ అధ్యక్షులు అరవింద్, సంపత్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గుండె సంబంధిత సమస్యలా ..?



సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

సింగరేణి ఉద్యోగులకు
రిటైర్డ్ వారికి

FORTUNE
MEDCARE HOSPITAL
Ray of HOPE

క్యాష్‌లెస్
నగదు రహిత వైద్య సేవలు

సివిల్ హాస్పిటల్ ప్రక్కన, కరీంనగర్
Helpline 9985 104 108